క్లుప్తంగా

నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం దేగాం గ్రామంలో బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ డీఈ హరిచంద్ తెలిపారు. దేగాం సబ్‌స్టేషన్‌లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించే కార్యక్రమంలో ఆర్మూర్, ఆలూర్ మండలాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలి



రుద్రూర్: పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఇవ్వాలని కోటగిరి ఎంపీటీసీ, డీసీసీ కార్యదర్శి కొట్టం మనోహర్ సూచించారు. కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో సమస్యలను తెలుసుకున్నారు. హెచ్‌ఎం శ్రీనివాస్‌రావ్, మాజీ ఎంపీపీ గంగాధర్‌రావ్ దేశాయ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షాహీద్ ఉన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రుద్రూర్: సైబర్ నేరగాళ్లు ప్రజలను పలు రకాలుగా మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, వీరి పట్ల అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ అంజాద్ సూచించారు. రుద్రూర్ మండలం చిక్కడపల్లి గ్రామంలో మంగళవారం సైబర్ నేరాలపై ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. అమాయకులను సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారని, అపరిచితులకు ఓటీపీలు చెప్పవద్దని, వ్యక్తిగత వివరాలు ఇవ్వవద్దన్నారు. చిన్న పిల్లలకు ఫోన్‌లు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలని సూచించారు. కానిస్టేబుల్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

రేపు ఇసుక వేలం

రుద్రూర్: పోతంగల్ మండల కార్యాలయం వద్ద ఈనెల 11న (గురువారం) ఇసుక వేలం పాట నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తహసీల్ కార్యాలయం వద్ద ఐదు ట్రాక్టర్ల ఇసుక, మండలంలోని శేషాద్రిపారం శివారులో పది ట్రాక్టర్ల ఇసుక ఉందని పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనడానికి ఆసక్తిగలవారు రూ. 5వేలు డిపాజిట్ చేయాలని తెలిపారు.

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య



ఆర్మూర్‌టౌన్: విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని ఆర్మూర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకులు అన్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం వచ్చే విద్యా సంవత్సరం కోసం అడ్మిషన్‌డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు, స్కాలర్‌షిప్‌లు, నాణ్యమైన బోధన అందుతుందన్నారు. గత సంవత్సరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఓ విద్యార్థిని హెచ్‌ఈసీలో స్టేట్ 3వ ర్యాంక్ సాధించిందని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే చేరాలని కోరారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ దేవారం, అధ్యాపకులు స్వామి, రాజకళ తదితరులు పాల్గొన్నారు.

ఫైర్‌స్టేషన్ నిర్మాణానికి స్థలం కేటాయింపు



బాల్కొండ: మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ నిర్మాణం కోసం సర్వే నంబరు 1333లో 0.20 గుంటల భూమిని అధికారులు కేటాయించారు. ఈసందర్భంగా మంగళవారం సదరు స్థలాన్ని తహసీల్దార్ శ్రీధర్, అగ్నిమాపక సిబ్బంది సందర్శించారు. కలెక్టర ఆదేశానుసారం స్థలాన్ని కేటాయించినట్లు అధికారులు తెలిపారు. డీటీ వినోద్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తప్పుల్లేకుండా నమోదు చేయాలి

- బోధన్ ఆర్డీవో రాజాగౌడ్
- పలు మండలాల్లో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పరిశీలన



వర్నిలో..



రుద్రూర్‌లో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న బోధన్ ఆర్డీవో రాజాగౌడ్

రుద్రూర్/వర్ని: ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలని బోధన్ ఆర్డీవో రాజాగౌడ్ సిబ్బందికి సూచించారు. ఇటీవల అన్ని మండలాలు, గ్రామాల్లో అభయహస్తం ప్రజాపాలన కార్యక్రమం కింద అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రస్తుతం అన్ని మండల కేంద్రాల్లో ఆయా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. రుద్రూర్, వర్ని మండల కేంద్రాల్లో కొనసాగుతున్న దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను మంగళవారం ఆర్డీవో రాజాగౌడ్ పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడారు. డాటా ఎంట్రీలో సమస్యలున్నాయా అని ప్రశ్నించారు. ఆవసరమైతే మరిన్ని కంప్యూటర్‌లు ఏర్పాటు చేసుకోవాలని, నిర్దేశిత సమయంలో నమోదు పూర్తి చేయాలని సూచించారు. త్వరితగతిన ఎంట్రీలను పూర్తి చేయాలని, ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శికి డాటా ఎంట్రీ లాగిన్ ఇచ్చి, పని వేగవంతం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు. తహసీల్దార్లు వెంకటేశం, నారాయణ, మండల పరిషత్ అధికారులు బాల గంగాధర్, చందర్ నాయక్, మండల ప్రత్యేక అధికారి మధుసూదన్, ఎంపీడీవో బషీరుద్దీన్ తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ..

ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయంలో..



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం తెలంగాణ జీహెచ్‌ఎం అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆర్డీవో వినోద్‌కుమార్ ఆవిష్కరించారు. ఎంఈవో రాజగంగారం, హెచ్‌ఎంలు హరిత, వనజ, చలం, పండరి, లింగన్న, శ్రీనివాస్, రెహమాన్ హెచ్‌ఎం, నారాయణ పాల్గొన్నారు.

విశ్వకర్మ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..



బోధన్: పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో మంగళవారం విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను బోధన్ ఏసీపీ కిరణ్ కుమార్, సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రాఘవాపురం గోపాల కృష్ణాచార్య, డివిజన్ అధ్యక్షుడు పరమేశ్వర్, గౌరవ అధ్యక్షుడు మురహరి, కోశాధికారి వేణు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్‌కుమార్, లక్ష్మణాచారి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో రోటరీ క్లబ్ నూతన సంవత్సర క్యాలెండర్, స్టిక్కర్స్‌ను ఏసీపీ జగదీశ్‌చందర్ ఆవిష్కరించారు. అనంతరం రోటరీ అధ్యక్షుడు పట్వారీ గోపికృష్ణ ఏసీపీని సన్మానించి జ్ఞాపికను అందజేశారు. క్లబ్ కార్యదర్శి పట్వారి తులసి, ప్రాజెక్ట్ చైర్మన్ రాస ఆనంద్, పుష్పకరావు, రజనీష్ కిరాడ్, శశిధర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో విద్యార్థుల మధ్య సోదరభావం



మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

తెయూ(డిచ్‌పల్లి): క్రీడాపోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో సోదరభావం పెంపొందుతుందని తెలంగాణ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కో–ఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ యూనివర్సిటీ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా యువజన క్రీడోత్సవాలు నిర్వహించగా, మంగళవారం ముగిశాయి. చివరి రోజు విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి రవీందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని దేశభక్తి పెంపొందించుకోవాలన్నారు. ఏబీవీపీ ప్రతినిధులు శివ, నాగరాజు, సాయికుమార్, అమృత్‌చారి, హరికృష్ణ, రుషి పాల్గొన్నారు.

సంక్షిప్తం

పాఠశాలకు టీవీ వితరణ



డొంకేశ్వర్(ఆర్మూర్): మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మంగళవారం రాకేశ్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్మార్ట్ టీవీని వితరణ చేశారు. అనంతరం దాత క్లెంం లింగారెడ్డిని ఉపాధ్యాయులు సన్మానించారు. సర్పంచ్ చాయచందు, ఎంఈవో శ్రీనివాస్, హెచ్‌ఎం సబేరా బేగం, ఉపాధ్యాయులు గంగాధర్, సునిత ఉన్నారు.

హైస్కూల్‌కు విరాళం



వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ ఉన్నత పాఠశాలలో మరమ్మతుల కోసం 'మన ఊరు – మన బడి, మన నిధి' కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులు మంగళవారం రూ.5వేల విరాళం అందజేశారు. విరాళం అందజేసిన ప్రజాప్రతినిధులు, గ్రామస్తులకు హెచ్‌ఎం రమేశ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ ఏనుగు గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ దురాజి రవి, ఉపాధ్యాయుడు బాషిద్, మారుతి, సంతోష్, చక్రపాణి, ఉన్నారు.

దృష్టిలోపం విద్యార్థుల గుర్తింపు



డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని డొంకేశ్వర్, తొండాకూర్ ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం కంటిచూపు లోపం, మందబుద్ధి గల విద్యార్థులను జిల్లా సహిత విద్య సమన్వయ కర్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుర్తించారు. గుర్తించిన విద్యార్థులకు కంటి అద్దాలతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. హెచ్ఎంలు లింగారెడ్డి, సురేశ్, తదితరులున్నారు.

ఉపాధ్యాయుడికి ఘన నివాళి



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడు అమరావాజి ప్రవీణ్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో మంగళవారం పాఠశాలలో ఆయన చిత్రపటం వద్ద స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు ఘన నివాళులు అర్పించారు. సర్పంచ్ క్లెంం మోహన్ రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ వెలిమెల గంగారెడ్డి, హెచ్‌ఎం నరేందర్, ఉపాధ్యాయులు అశ్పాక్ అహ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు బోధన్‌కు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ రాక

బోధన్‌టౌన్(బోధన్): ఎంఐఎం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ బుధవారం బోధన్‌కు రానున్నారు. పట్టణంలోని అయేషా గార్డెన్‌లో విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ బుక్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని, అనంతరం 2వ వార్డులో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు ఎంఐఎం పార్టీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.

శబరిమలకు తరలిన స్వాములు



మోర్తాడ్: మండలంలోని తిమ్మాపూర్ నుంచి అయ్యప్పమాలధారణ స్వాములు మంగళవారం ఇరుముడి ధరించి శబరిమలకు బయలుదేరారు. మకర సంక్రాంతి రోజున జ్యోతి దర్శనం తరువాత ఇంటికి తిరిగివస్తామని స్వాములు తెలిపారు. గురుస్వామి రొక్కం మురళి, తిమ్మాపూర్, ఉప్లూర్, మోర్తాడ్, ఆర్మూర్‌లకు చెందిన అయ్యప్ప భక్తులు ఉన్నారు.

అమ్మ జ్ఞాపకార్థం అన్నదానం



బోధన్‌టౌన్(బోధన్): లయన్స్ క్లబ్ ఆఫ్ రాయల్, హ్యూమన్ రైట్స్‌ఫోరం ఆధ్వర్యంలో హ్యూమన్ రైట్స్ ఫోరం జిల్లా చైర్మన్ జ్యోతిరాజ్ తన తల్లి లీల జ్ఞాపకార్థం మంగళవారం పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో అన్నదానం చేశారు. 110 మందికి అన్నదానం చేసినట్లు జ్యోతిరాజ్ కుటుంబ సభ్యులు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రాయల్ ప్రతినిధులు కటకం రమేశ్, రమేశ్‌పవార్, జ్ఞానేశ్వర్, రవి, గిరి, స్వామి పాల్గొన్నారు.

షేక్ ఫాతిమాకు నివాళి



వేల్పూర్: మండలంలోని రామన్నపేట్ గ్రామంలో మంగళవారం బహుజన చదువుల తల్లి షేక్ ఫాతిమాబేగం జయంతిని మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్త్రీ విద్యకోసం ఆమె ఎంతో పాటు పడ్డారని కొనియాడారు. సంఘ ప్రతినిధులు దార్ల కవిత, స్వప్న, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సీఏగా ఎంపిక

రెంజల్(బోధన్): చార్టర్డ్ ఎకౌంటెంట్‌గా రెంజల్ మండలం దూపల్లి గ్రామానికి చెందిన శేషుగారి సాయిప్రతాప్‌రెడ్డి ఎంపికయ్యారు. మంగళవారం (ఇండియన్ చార్టర్డ్ ఆఫ్ ఎకౌంట్ ఇండియా) వెలువరించిన ఫలితాల్లో సాయిప్రతాప్ ఎంపికయ్యారు. రైతు కుటుంబానికి చెందిన దంపతులు భూంరెడ్డి, లావణ్యకు సాయి రెండో సంతానం. సాయి ఎంపికపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

నేటి నుంచి వికసిత్ భారత్ సంకల్పయాత్ర

మాక్లూర్: మండలంలోని గ్రామ పంచాయతీల వారీగా ఈనెల 10 నుంచి 25వరకు వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. 10న కల్లెడి, 11న చిన్నాపూర్, మామిడిపల్లి, 12న గుత్ప, గుత్పతండా, 13న రాంచంద్రపల్లి, సట్లాపూర్‌తండా, 14న మదన్‌పల్లి, ఒడ్యాట్‌పల్లి, 15న ముత్యంపల్లి, అమ్రాద్‌తండా, 16న అమ్రాద్, బొంకన్‌పల్లి, 17న ముల్లంగి(బి), గొట్టుముక్కల, 18న వెంకటాపూర్, మిట్టా పల్లి, 19న వల్లభాపూర్, చిక్లీ, 20న గుంజలి, కొత్తపల్లి, 21న ధర్మోరా, మాదాపూర్, 22న గంగమంద, వేణుకిషన్‌నగర్‌తండా, 23న మాదాపూర్, మాక్లూర్, 24న కొండితండా, సింగంపల్లితండా, 25న డీకంపల్లిలలో కార్యక్రమాలు ఉంటాయన్నారు.

హైదరాబాద్‌కు తరలివెళ్లిన నాయకులు



పెర్కిట్(ఆర్మూర్): హైదరాబాద్‌లో బుధవారం నిర్వహించిన 1104 యూనియన్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆర్మూర్ డివిజన్ నాయకులు మంగళవారం తరలివెళ్లారు. మామిడిపల్లి చౌరస్తా నుంచి ప్రత్యేక వాహనాల్లో బయల్దేరారు. హైదరాబాద్ వెళ్లిన వారిలో 1104 యూనియన్ డివిజన్ అధ్యక్షుడు ఎం.సంజీవ్, ప్రధాన కార్యదర్శి కే.నరేందర్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్‌గౌడ్, గంగారాం, నాగభూషణం, నర్సయ్య, సురేశ్‌బాబు, షకీల్, రాంచందర్, రాజలింగం ఉన్నారు.

ఇంటింటికీ రాములోరి అక్షింతల పంపిణీ





వన్నెల్(బి)లో ఇంటింటికీ అక్షింతలు అందజేస్తున్న వీహెచ్‌పీ సభ్యులు.. దత్తాపూర్‌లో..

బాల్కొండ: బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం ఇంటింటికీ ఆయోధ్య రాములోరి అక్షింతలను హిందూసంఘాల ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రతి ఇంటిలో మహిళలు మంగళహారతులతో అక్షింతలకు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేస్తు అక్షింతలను అందుకున్నారు. బీజేపీ నాయకులు, వీహెచ్‌పీ సభ్యులు తదితరులు ఉన్నారు.

డొంకేశ్వర్(ఆర్మూర్): అయోధ్య రాములవారి అక్షింతలు మంగళవానం డొంకేశ్వర్ మండలం దత్తాపూర్ గ్రామానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు ఊరేగింపు నిర్వహించి దత్తాశ్రమంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేశారు.

బోధన్: సాలూర మండలంలోని మందర్న గ్రామంలో మంగళవారం అయోధ్య అక్షింతల శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. హున్సా గ్రామంలో శోభాయాత్ర ప్రారంభమై మందర్న గ్రామం వరకు కొనసాగింది. సర్పంచ్ రావుబా గంగాధర్, హున్సా సొసైటీ చైర్మన్ మందర్న రవి, గ్రామ పెద్దలు, నాయకులు రమేష్, మోహన్‌దేశాయ్, శివరాజ్, సుధాకర్ పటేల్,ముప్పాడి లక్ష్మణ్, సంజు కుమార్, నాగ్‌నాథ్ పటేల్, హోట్లప్ప పాల్గొన్నారు.

ఎడపల్లి(బోధన్): మండలంలోని ఏఆర్‌పీ క్యాంపులో మంగళవారం అయోధ్య రాములోరి పూజిత అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ప్రజలు భక్తి శ్రద్ధలతో అక్షింతలను స్వీకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు మంగళారతులతో స్వాగతం పలికారు. ఇంటింటికీ రాముడి చిత్రపటాలను అందజేశారు. నాయకులు బలరాం, మల్కాస్వామి, జ్యోతి, శ్రీనివాస్ గౌడ్, రాం గోపాల్, ఆశన్న, భాగయ్య, శ్రీనివాస్, నర్సింలు, నరేందర్, ప్రవీణ్, జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి(రుద్రూర్): కోటగిరిలో మంగళవారం అయోధ్య రామయ్య అక్షింతల వితరణ కార్యక్రమాన్ని పార్టీలకతీతంగా నిర్వహించారు. సంయోజక్ అనిల్, సహ సంయోజక్ శ్రీనివాస్, కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, రవి, సత్యనారాయణ, సభ్యులు కాపు శ్రీనివాస్, గోపి, శంకర్, సాయిలు ఉన్నారు.



కోటగిరిలో..



ఏఆర్‌పీ క్యాంపు గ్రామంలో..



దత్తాపూర్‌లో పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్‌లోని బొర్ర గణపతి ఆలయంలో మంగళవారం వీడీసీ ఆధ్వర్యంలో ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించారు. గ్రామానికి చెందిన పుచ్చుల రమేశ్ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనకు తనవంతుగా రూ.లక్షా 25వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో హోమం, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. వీడీసీ అధ్యక్ష, కార్యదర్శులు సాయికుమార్, రాజు, పురోహితుడు ప్రభాకరశర్మ, భక్తులు పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణోత్సవం



బోధన్‌రూరల్(బోధన్): పట్టణంలోని శ్రీచక్రేశ్వర ఆలయంలో మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా శివపర్వతుల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శివపార్వతుల ఉత్సవమూర్తులకు ఆలయ ప్రధానార్చకులు గణేష్ మహరాజ్ మంత్రోచ్చారణతో కల్యాణం జరిపించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ బీర్కూర్ శంకర్, ప్రధానార్చకులు గణేష్ మహరాష్, అర్చకులు మహేష్ పఠాక్, శివ పంతులు, భక్తులు పాల్గొన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు



రెంజల్(బోధన్): మండలంలోని రెంజల్, కల్యాపూర్ గ్రామాల్లో మంగళవారం బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి నిర్వహిస్తున్న అయేషా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు కాశం నిరంజన, మర్ల రమేశ్‌కుమార్ పోటీలను ఏర్పాటు చేయగా యువతులు, మహిళలు పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు అయేషాఫాతీమా ట్రస్ట్ అధ్యక్షురాలు బహుమతులను అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు భూంరెడ్డి, రఫీక్, ఆసాని అనీల్, అగ్గు నారాయణ, సాయాగౌడ్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి సూచించారు. పెర్కిట్‌లో మంగళవారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హా జరై మాట్లాడారు. 2047 సంవత్సరం నాటికి భారతదేశం ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశంగా చూడాలన్నదే ప్రధాని నరేంద్రమోదీ సంకల్పం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల వరకు చేర్చడంలో జిల్లా ఎంపీ ధర్మపురి అ ర్వింద్ పాత్ర అభినందనీయమన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించా రు. నాయకులు పాలెపు రాజు, నూతుల శ్రీనివాస్‌రెడ్డి, పులి యుగందర్, దుగ్గి విజయ్, సాయినాథ్‌రెడ్డి, భారత్ గ్యాస్ మేనేజర్ సుమన్, ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ సంజీవ్, ఏఈవో నరేష్, వైద్యురాలు మానస, ఐసీడీఎస్ అధికారిణి జ్యోతి, వెటర్నరి డాక్ట ర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – డెవిల్ (తెలుగు)-10.05, 7.00
రాఘువరెడ్డి (తెలుగు) – 4.15
సలార్ (హిందీ)– 10.10
స్క్రీన్-2 – సలార్ (తెలుగు)– 11.00, 2.35, 6.10, 9.45
స్క్రీన్-3 – హాయ్‌నాన్న– 12.20, 6.45, 10.00, డెవిల్ (తెలుగు) – 3.35

వేతన బకాయిలు చెల్లించాలి



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ మున్సిపాలిటీలోని పారిశుద్ధ్య, ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు రెండు నెలల వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని ఇఫ్టు జిల్లా ఉపాధ్యక్షుడు బి.మల్లేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బోధన్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, కమిషనర్ ఖమర్‌అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ.. కార్మికులకు రెండు నెలల వేతనాలు చెల్లించకపోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు రావాల్సిన పీఆర్‌సీ 7 నెలల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో కార్మిక ప్రతనిధులు సందీప్, సురేందర్, గంగాధర్, సాయిలు, భీమ్, సంజీవ్, లక్ష్మణ్, సైదమ్మ, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.